# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 7 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6




## బాసరలో శ్రీరామనవమి శోభయాత్ర

పురవీధుల్లో మార్మోగిన జైశ్రీరామ్



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా శ్రీ రామనవమి

ఊరూరా
మారు మ్రోగిన జైశ్రీరామ్
అదిలాబాద్ నిర్మల్
బైంసాలలో భారీ ర్యాలీ
పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యేలు
జిల్లా కలెక్టర్ ఎస్పీలు
ఆకట్టుకున్న
శ్రీరాముని ప్రతిమ



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** శ్రీరామనవమి పండుగ ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో ఆది వారం కన్నుల పండుగగా ఘ నంగా జరిగింది. ఉత్సాహంతో యువత కేరింతలు వేస్తూ జై శ్రీరామ్ నినాదాలతో హెూరె త్తిం చారు. ఊరు రా జైశ్రీరామ్ ని నాదాలే వినిపించాయి. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తం గా ప్రధాన పట్టణాలు పూర్తి గా కాషాయమయమయ్యాయి. అదిలాబాద్, బైంసా, నిర్మల్, ఖానాపూర్, తదితర ప్రాంతాల లో పెద్ద ఎత్తున శోభయాత్రలు నిర్వహించారు. రాముని ప్రతి మతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు. యు వకులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఉత్సాహంతో కేరింతలు వేస్తూ జైశ్రీరామ్ అని నినాదాల తో మారుమ్రోగించారు. పట్ట ణాలలో పురవీధుల గుండా కాషాయ జెండాలను ఎగురవే శారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శ్రీరాముని కళ్యాణం అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆనందో త్సాహల మధ్య శ్రీరామ కళ్యా ణానికి హాజరయ్యారు. ఆల యాలలో ప్రత్యేక పూజలు ని ర్వహించి సీతారాములను ద ర్శించుకున్నారు. సీతారాముల కళ్యాణ మహెూత్సవం సంద ర్భంగా ప్రత్యేక కట్న కానుకలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. అదిలాబాద్

## బాసర ట్రిబుల్ ఐటీ కళాశాలలో చెస్ పోటీలు

గ్రామీణ యువతను ప్రోత్సహించడానికి చెస్ పోటీలు
రెండు రోజుల పోటీలను ప్రారంభించిన వీసీ ప్రొఫెసర్ గంటా చక్రపాణి
బాసర ఆర్జీయుకేటీలో చెస్ పోటీలను నిర్వహించడం సంతోషకరం : వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్



బాసర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) బాసర ట్రిబుల్ ఐటీ లో చెస్ పోటీలు గ్రామీణ యువత, విద్యార్థుల్లో చెస్ ఆటను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న చెస్ నెట్‌వర్క్ సంస్థ, హైదరాబాద్‌లోని గ్యాప్‌స్కిల్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ మద్దతుతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. ఏప్రిల్ 6-7, 2025 తేదీలలో ఆర్జీయుకేటీ క్యాంపస్‌లో రెండు రోజుల చెస్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఆర్జీయుకేటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ,



## బెట్టింగ్‌పై జిల్లాలో పూర్తి నిషేధం

పట్టణంలో బెట్టింగ్ చేస్తున్న వారిపై నాలుగు కేసులు
బెట్టింగ్ అలవాటు పడి యువ త ప్రాణాల మీదికి తెచ్చుకోవ ద్దు
యువత మోసపూరిత ప్రకట నలు, సందేశాలు నమ్మి మోస పోకూడదు
బెట్టింగ్ ప్రోత్సహించిన, బెట్టిం గ్ కి పాల్పడిన వారిపై కఠిన చ ర్యలు
బెట్టింగ్ నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



## వైభవంగా శ్రీరాముడి శోభాయాత్ర

**యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**మనం ధర్మాన్ని కాపాడితే - ధర్మమే మనల్ని కాపాడుతుంది**

**పజలందరూ ఐకమత్యంతో మెలగాలి**

**బోథ్, శాసనసభ్యులు అనిల్ జాదవ్**

**బోథ్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన భారీ శోభ యాత్రను ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం శోభ యాత్రలో యువకులతో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా శోభ యాత్ర ముందు కొబ్బరికాయ కొట్టి శుభ యాత్రను ప్రారంభించారు. తదనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రామ నవమి సందర్భంగా ప్రజలందరూ ఐక్యమత్యంతో శోభాయాత్రలో భాగమవడం ఆనందమని ఇలాగే అందరూ మన ధర్మాన్ని కాపాడాలని మనం ధర్మాన్ని కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాసరలో శ్రీరామనవమి శోభయాత్ర

**బాసర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి శోభయాత్ర, శ్రీరాముని విగ్రహంతో బాసరలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేశారు భక్తి పాటలు, నృత్యాలు చేస్తున్న యువకులు, ర్యాలీలో సుమారుగా బాసర మండల కేంద్రానికి చెందిన 300 మంది యువకులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాసర ఎస్సై గణేష్ ఏఎస్ఐ గంగారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్లు మజ్జిగ పంపిణీ చేశారు భాసరలో శ్రీరామనవమి రోజు శోభాయాత్ర నిర్వహించడం పట్ల భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బాసర గ్రామ యువకులు బజరంగ్దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాసర త్రిబుల్ ఐటీ కళాశాలలో చెస్ పోటీలు

మొదటి పేజీ తరువాయి...

నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వంటివాటిలో మునిగిపోయి ఉండటంతో, చెస్ వంటి ఆటలు వారి ఏకాగ్రతను పెంపొందించడంలో కీలకంగా మారతాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాల బారిన పడకుండా ఉండేందుకు ఈఆటపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ చెస్ నెట్‌వర్క్ ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలకు విశ్వవిద్యాలయం తరపున పూర్తి మద్దతు ఇస్తామని చెప్పారు. చెస్ ఆట వలన ఎంతో జ్ఞానాన్ని సంపాదించవచ్చని, చురుగ్గా ఏ విషయాన్నైనా గ్రహించగలిగే శక్తిని సంపాదించుకోవచ్చని తెలిపారు. చెస్ నెట్‌వర్క్ స్థాపక సభ్యుడు సుధీర్ కొడతి మాట్లాడుతూ, చెస్ ఆట గ్రామీణ యువతలో సాంస్కృతిక మార్పు తీసుకోరావడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చెస్ నెట్‌వర్క్ సాయంతో విద్యార్థులు తమ గ్రామాలకు ఈ ఆటను తీసుకెళ్లాలని కోరారు. ఈ పోటీలు మొదటగా స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించబడి అందులో ప్రతి ఆటగాడు ఏడు రౌండ్లు ఆడాల్సి ఉంటుందని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు, 50 చెస్ బోర్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెస్ నెట్వర్క్ బృంద సభ్యులు, సంజయ్ గజ్జల, అధ్యక్షుడు, హరి శ్రేరామోజు, ప్రధాన కార్యదర్శి, రాజన్న, కిరణ్ మర్రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఆర్జీయూకేటీ స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, పిడి శ్యాంబాబు, పిఈటిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా శ్రీ రామనవమి

మొదటి పేజీ తరువాయి...

బైంసా పట్టణాలలో జరిగిన భారీ ర్యా లీలలో అదిలాబాద్ పార్లమెం టు సభ్యులు గోడం నగేష్ తో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, కలె క్టర్ లు, ఎస్పీలు సైతం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించా రు. ఈ పూజల అనంతరం భారీ శోభ యాత్రలను ప్రారం భించారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా గట్టి పోలీసు బం దోబస్తును నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ని ర్వహించిన శోభాయాత్రకు ఎ టువంటి ఆటంకాలు కలగ కుం డా గట్టి పోలీసు బంధోబస్తును ఏర్పాటు చేశారు. శాంతియుత వాతావరణం లో పెద్ద ఎత్తున భక్తుల తాకిడితో శోభ యాత్ర లు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీరాముని ఆల యాలలో ప్రత్యేక అన్నదాన ప్ర సాదాలు నిర్వహించారు. ఉద యం నుండే భక్తులు పెద్ద ఎత్తు న ఆలయాలలో బారులు తీరా రు. ఈ శోభా యాత్ర కు ము ఖ్యంగా బజరంగ్ ధళ్, హిందూ వాహిని, విశ్వహిందూ పరిష త్, శివసేన, హిందూ ఉత్సవ సమితి, తదితర హిందూ సం స్థలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చే శాయి. ఈ ఉత్సవాలకు బిజెపి నాయకులు మద్దతు పలికారు. శ్రీరామనవమి సందర్భంగా పా ర్టీలకతీతంగా ఆలయాలలో ప్ర జాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల క ళ్యాణ మహోత్సవాన్ని వైభవో పేతంగా నిర్వహించారు. ఆది లాబాద్ లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన భారీ శోభ యాత్రను అదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మె ల్యే పాయల శంకర్ శ్రీరాముని ప్రతిమకు ప్రత్యేక పూజలు చే సి శోభయాత్రను ప్రారంభించా రు. ఉమ్మడి జిల్లాలోని బైంసా లో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్,స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ఎస్పీ జానకి షర్మిల లు గోమా తకు ప్రత్యేక పూజలు చేసి ర్యా లీని ప్రారంభించారు. ఖానా పూర్, ఉట్నూర్, ఆసిఫాబాద్ మంచిర్యాల, చెన్నూర్ మంద మర్రి, బెల్లంపల్లి, తదితర ప్రాం తాల్లో కూడా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరామన వమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవా లకు ఎమ్మెల్యేలు హాజరయ్యా రు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇందులో పార్టీల కతీ తంగా ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తు న పాల్గొని సీతారాముల కళ్యా ణ మహోత్సవంను అత్యంత వైభవంగా భాజాభజంత్రీలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రీ రాముని ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు తీర్చుకున్నారు.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సీతా రాముల ఆలయాలన్నీ భక్తు లతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఆల యాల్లో అన్నదాన ప్రసాదాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ముఖ్యంగా మహిళలు పాల్గొని సీతారాముల కళ్యా ణం మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు జరిపి అన్న దాన ప్రసాదాలు స్వీకరించారు.

## బెట్టింగ్‌పై జిల్లాలో పూర్తి నిషేధం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** జిల్లావ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ లు నిర్వహించినా, బెట్టింగ్ కు పాల్పడిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. యువత వి ద్యార్థులు అక్రమ బెట్టింగ్ ఆప్స్ కి అలవాటు పడి అప్పుల పా లై ప్రాణాల మీదకు తెచ్చు కుం టున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లతో బెట్టింగ్ కి పాల్ప డినా, గేమింగ్ యాప్స్ లలో గే మింగ్ ఆడినా, ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకుంటామ ని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా యువత ఆన్ లైన్ బె ట్టింగ్ వైపు వెళ్లకుండా ఉండాల ని, అందుకు యువత తీసుకో వాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియ జే శారు. నేటి సమాజంలో సాంకే తిక పరిజ్ఞానం సోషల్ మీడి యా ప్రభావం బాగా పెరిగింద ని, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది యు వత ప్రజలు ఆన్ లైన్ గేమింగ్ బెట్టింగ్ బారినపడి డబ్బు అ త్యాశతో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. మోసగాళ్ల మోసపూరిత ప్రకట నలు, సందేశాలు చూసి మోస పోతూ ఆన్ లైన్ బెట్టింగ్ లు పాల్పడడం, గుర్తింపు లేని అం తర్జాల సంస్థల్లో డబ్బులు పె ట్టు బడిల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతు న్నారని, తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్ ని ర్వ హించే వారిపై జిల్లా పోలీ సుల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవ ర్తన పై నిగా పెట్టాలని,ప్రతిరోజు పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలి పారు. క్రికెట్ బెట్టింగ్ ప్లేయింగ్ కార్డ్స్ బెట్టింగ్ యాప్స్ అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై ని ర్వహించిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఆన్ లైన్ బెట్టింగ్, గే మింగ్ యాప్ లు, ఆయా యా ప్ నిర్వాహకుల సూచనల మే రకే పని చేస్తాయని తెలిపారు.

**మావాల పోలీస్ స్టేషన్ లో న మోదైన రెండు కేసుల వివరా లు**

రాంనగర్ నందు బెట్టింగ్ నిర్వ హిస్తున్న వ్యక్తి షేక్ రియాజ్ %ం/శీ% ఖాజా మొయినుద్దీన్, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ఆల్ ప్యానె ల్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ ఉండగా పట్టుబడ్డాడని తెలి యజేశారు. ఇతని తో పాటు మహారాష్ట్ర కిన్వట్ కు సంబం ధించిన ఆరిఫ్ మరియు లడ్డూ చౌహన్ లపై కూడా క్రైం నం 128/2025, యు/సెక్9(1) టీఎస్ గేమింగ్ యాక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది. ఇతని వద్దనుండి ఒక మొబైల్ ఫోను 5000 నగదు రూపా య లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పిట్టలవాడకు సం బంధించిన గంథాడే సోహన్ %ం/శీ% దీపక్, అమాయక ప్రజల వద్ద డబ్బులు అత్యాశ చూపి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా అతనిని మావల పార్కు వద్ద పట్టుకోవడం జరిగిందని తెలి పారు. ఇతను ఆన్ లైన్ లో %ఎతీఅఎవ99.ఎశీఎ% ద్వారా డ బ్బులను బెట్టింగ్ నిర్వహించ డం జరుగుతుంది. ఇతని వద్ద నుండి ఒక సెల్ఫోన్ 5000 రూ పాయల నగదు సీజ్ చేయడం జరిగిందని, ఇతనిపై మావల పోలీస్ స్టేషన్ నందు క్రైం నం బర్ 129/2025, యు/సెక్ 9 (1) టీఎస్ గేమింగ్ యాక్ట్ తో కేసు నమోదు చేయడం జరి గింది. ఆదిలాబాద్ ఒకటో పట్ట ణ పోలీస్ స్టేషన్ లో బుక్తాపూ ర్ నందు ఖిల్లా ఏరియా కు సం బంధించిన సుల్తాన్ %ం/శీ% నాస ర్, ఒక మైనర్ సెల్ ఫోన్ లో %బశ్రీ- ౯తీుఎఅఅశ్రీఅఅఎ% అనే ఆప్ ద్వారా ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడు తున్నారని, వారిపై ఆదిలా బా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైం నంబర్ 151/2025, యు/సెక్ 9(1) టీఎస్ గేమింగ్ యాక్ట్ తో కేసు నమోదు చేయ డం జరిగింది. వీరు ఇద్దరు గత రెండు రోజులలో ఆన్ లైన్ బె ట్టింగ్ ద్వారా 15 వేల రూపా యలను పోగొట్టుకోవడం జరి గిందని తెలిపారు. బెట్టింగ్ కి పాల్పడడం బెట్టింగ్ నిర్వ హిం చడం బెట్టింగ్ ని ప్రోత్సహించ డం చట్ట ప్రకారం నేరంగా పరి గణించబడుతూ వారిపై కేసు లు నమోదు చేయబడతాయ ని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే .. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూనే ధర్మరక్షణకు పా టుపడాలని ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆది వారం కడెం, బెల్లాల్, జన్నా రం, దస్తురాబాద్ మండలం లోని రేవోజీపేట, ఉట్నూర్ మండలాల్లోని శ్రీరామా ఆల యాల్లో శ్రీరామ నవమి పర్వది నాన్ని పురస్కరించుకుని సీతా రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడెం మండల కేంద్రంలోని శ్రీ రామ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్క రూ సంస్కృతి సాంప్రదాయాల ను కాపాడుకోవాలని సూచిం చారు. చెడు మార్గం నుండి మంచి మార్గం వైపు నడవాల ని పేర్కొన్నారు. ధర్మ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పడాలని అన్నారు. నేటి యువత సన్మా ర్గంలో నడవాలని,సమాజంలో తల్లి తండ్రుల పేరును అగ్ర గ్రా మీగా నిలిపేందుకు కృషి చే యాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో కడెం, జన్నారం, ఉట్నూర్, దస్తురాబాద్ మండ లాల నాయకులు, భక్తులు త దితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 12,13,14, తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ .. సిరికొండ లో చలో జోడేఘాట్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**సిరికొండ ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** ఈనెల 12, 13, 14 తేదీలలో మూడు రోజులపాటు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొమరం భీమ్ పోరా ట గడ్డ జోడేఘాట్ లో తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలు నిర్వ హిస్తున్నట్లు తుడుం దెబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ తెలిపారు. ఈ మహాసభలకు ఆదివాసి గిరిజనులు పెద్ద ఎ త్తున తరలివచ్చి విజయవం తం చేయాలని కోరారు. ఈ మే రకు ఆదివారం సిరికొండ మం డల కేంద్రంలో స్థానిక తుడుం దెబ్బ నాయకులతో కలిసి గోడ పత్రులను ఆవిష్కరించారు. తుడుం దెబ్బ రాష్ట్ర మహా స భల తలపెట్టిన చలో జోడెన్ ఘాట్ కు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తు డుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్, మండల అధ్యక్షు లు కుంర యాదవ్ రావు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట స మితి తుడుందెబ్బ,రాష్ట్ర మ హా సభలను ఈనెల 12,13,14 తే దీలలో మూడు రోజుల పాటు కొమురం భీమ్, ఆసిఫా బాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర మహా సభలకు తెలం గా ణ రాష్ట్రము లోని,అన్నీ జిల్లా ల, మండల కమిటీ, డివిజన్ క మిటీ, జిల్లా కమిటీ, రాష్ట్ర కమి టీ, బాధ్యతలు, అనుబంధ సంఘాలు, తుడుందెబ్బ నా యకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న ద మణ కాండకు వ్యతిరేకంగా పో రాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ ఆది వాసీల, మనుగడ ను కోల్పో తున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాం గం లోని ఆదివాసీ హక్కులు, చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉ ద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రము లో ఆదివాసీల భవి ష్యత్ తీవ్ర నిరాశ కు గురైంద ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆది వాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని, ఆదివాసీ లకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పా ర్టీలు కేవలం ఆదివాసీలను ఓ టు బ్యాంక్ గానే చూస్తున్నాయ ని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవ ల్సిన ప్రజా ప్రతినిధులు పూ ర్తిగా విఫలం అయ్యారని, ఆది వాసీల పై జరుగుతున్న కుట్ర లను తిప్పికొట్టెందుకు ఆదివా సులు సంసిద్ధం కావాలని సం కల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తు డుందెబ్బ రాష్ట్ర మహా సభల ను ఏర్పాటు చేయడం జరుగు తుందని,ఈ మహా సభలకు సంబంధించిన



కరపత్రాలు వి డుదల చేశారు. ఈ సంద ర్భం గా తుడుం దెబ్బ రాష్ట్ర కో క న్వీనర్ గోడం గణేష్ మాట్లాడు తూ తుడుం దెబ్బ రాష్ట్ర మ హాసభలకు తెలంగాణ రాష్ట్రం లోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సం ఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాస భలను విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో గోడం గణేశ్ తుడుందెబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ తో పాటు కుంర యదవరావు మండల అధ్యక్షులు సిరికోండ,పేందుర్ అమృత్ రిమ్మ సార్ మేడి, వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్ర దాన కార్యదర్శి,సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జి ల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గ ణపతి డివిజన్ ఉపాధ్యక్షులు, తొడసం ప్రకాష్, సిడాం మహ దు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీరామజ్యోతి సభ్యులు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రాజీవ్ నగర్ లోని అమ్మ ఒడి సేవా కేంద్రం వద్ద శ్రీరామజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పూజారి మల్లేశ్ చారి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం తంతు నిర్వహించారు, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, మామిడాల రాజేశం దంపతులు అన్నప్రసాదానికి సహకరించారు, గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేసి ఆ భగవంతుని ఆశీర్వాదము కరుణా కటాక్షం కలగాలని శ్రీ రామ జ్యోతి-రాజీవ్ నగర్ సేవా సమితి సభ్యులు ప్రార్ధించారు. ఈ ఉత్సవం లో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బిఆర్ఎస్ మైనారిటీ నాయకుల సర్వ సభ్య సమావేశం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ భాయ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ క్యాంపు ఆఫీస్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో బెల్లంపల్లి ఖాబ్రస్థాన్ మరియు సాధిఖానా గురించి పాలు సమస్య ల గురించి చర్చించుకోవడం జరిగింది. త్వరలో మావంతు కృషి మరియు ముస్లిం మైనారిటీ సమస్యల గురించి బిఆర్ఎస్ తరుపున పురటం చేస్తాం అని ప్రభుత్వం ఖదిలేలా వారు ముస్లిం మైనారిటీ ల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానలు నేర వేర వరకు మా యొక్క పోరాట లు ఆగవు అని చర్చించి కోవడం జరిగింది. ఈ సమావేశం లో మాజీ మున్సిపల్ కోప్షన్ మెంబెర్ వాజిద్ , టౌన్ జనరల్ సెక్రటరీ కాలిమ్ ,టౌన్ నాయకులు ఖాలీల్ హనీఫ్,పాషా,సాజిద్,ఖాళీల్అస్లాం,రహీమ్,అఋ,సజ్జు,చోటు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంలో

# బాల్క సుమన్ విఫలమయ్యారు



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంలో పది సంవత్సరాలు కాలంలో బాల్క సుమన్ విఫలమయ్యారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లల ఓదెలు, బాల్క సుమన్ హయాంలో నిర్మాణ పనులు నత్త నడకన నడిచి క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవరోధం కలిగించాయన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికల్లో క్యాతనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. గత పది సంవత్సరాలు కాలంలో బాల్క సుమన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా కాలయాపన చేసి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ క్యాతనపల్లి గేటు వల్లన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏ ఒక్క రోజు ఫ్లైఓవర్ నిర్మాణ విషయంలో సమీక్ష నిర్వహించలేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు క్యాతనపల్లి ప్రజలకు చేసింది ఏమీ లేదని అబద్ధ ప్రచారాలు చేస్తూన్నారని అన్నారు. ఇకనైనా వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని బిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినందుకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, మిట్ట సుధాకర్, పలిగిరి కనకరాజు, గోపతి బానేష్, పనాసరాజు, కొక్కుల సతీష్, బింగి శివకిరణ్, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, లాడెన్, మేకల శ్రీను, ఆకుల వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె దినేష్, మండల వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవి, రామకృష్ణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాస్కర్, రామ్ సాయి, సంగ తిరుపతి, సంపత్, మహిళా నాయకురాలు పుష్ప, సునీత, శారద, రాజేశ్వరి, సృజన, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** భారతీయ జనత పార్టీ ఆవి ర్భావదినోత్సవాన్ని పుర స్క రించుకొని ఆదివారం జిల్లా పా ర్టీ కార్యాలయం న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసన స భ్యులు శంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు పతంగిబ్రహ్మానం దం తో కలిసి జండా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా జి ల్లా అధ్యక్షులు ద్వజారోహణ చేసి మహనీయుల చిత్రపటాని కి పూలమాలలు అర్పించారు. వారితో పార్టీ నాయకులు రాష్ట పార్టీ కౌన్సిల్ మెంబర్ తాటి పె ల్లి రాజూ, నాయకులు ఆకుల ప్రవీణ్, వేద వ్యాస్, మహేందర్ లాలా మున్నా, జోగురవి, ధోని జ్యోతి, సంతోష్, కృష్ణ యాదవ్ భుమేస్, చంద్రకాంత్, రైల్వే బో ర్డు మెంబర్ షిండే గణేష్ పాటి ల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహం తో ఇంటి పై జెండా ఎగురవేసిన ఎంపీ నగేష్

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా ఆదివారం ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఉత్సా హంతో ఆయన స్వగృహమైన ఆదిలాబాద్ లోని హౌసింగ్ బో ర్డు కాలనీ లోని ఇంటి పైన పా ర్టీ జెండాను ఎగరవేశారు.



# రామనవమి శోభయాత్రలో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** శ్రీరామ నవమి సందర్బంగా నార్నూర్ మండల కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు చల్లని దీవెనలు అందించాలని శ్రీరాముడ్ని ప్రార్థించారు. నార్నూర్ స్వాగత ద్వారం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి గుండా లిరామనామ జపంతో శాంతియుతంగా సాగింది. హనుమాన్ దీక్ష పరులు, యువతీ యువకులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శోభయాత్రకు శోభను పెంచారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, %జ్ఞుఖంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, యశ్వంత్ రావు చవాన్,మాజీ ఉప సర్పంచ్ చవాన్ మహేందర్, బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి రాథోడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే, మాజీ జెడ్పిటిసి



జ్ఞానోబా పుష్కర్, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, చైర్మన్ దిగంబర్ ఆడే, %ూవీజ% డైరెక్టర్ జాదవ్ కైలాస్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ రాథోడ్ దిలీప్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆడే విలాస్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ చాలుర్కర్, గజానంద్ మాజీ సర్పంచ్ సావింధర్ రాథోడ్, ధర్మ రక్షిత్ జాదవ్, గోవింద్ స రామ్ నివాస్, హరినివాస్,రామ్ , జాదవ్ సచిన్, అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్,బాలు సురేష్ సంతోష్ రాథోడ్, రాహుల్, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రపంచ దేశాలు హిందూ ధర్మం సంప్రదాయాల వైపు చూస్తున్నాయి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** నేడు ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మం, సంప్రదాయాల వైపు చూస్తున్నాయని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీ రా మనవమి సందర్భంగా మండ లంలోని బోరాజ్. పిప్పర్ వాడ రామాలయంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణం మహో త్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించారు. తా ను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటి వర కు 40 రామాలయాలు నిర్మా ణం జరిగిందన్నారు. ఆధ్యాత్మి క కార్యక్రమాలు చేపట్టడం అ భినందనీయమన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తను వం తు సహాయ సహకారాలు ఎల్ల ప్పుడూ ఉంటాయన్నారు. భా రతీయ జనతా పార్టీ నాయకు లు అశోక్ రెడ్డి, ము కుంద్, ర త్నాకర్ రెడ్డి, ఆదిత్య, భూమ న్న, సుభాష్, రాజు, రాజన్న తదితరులున్నారు.



## బాసరలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**బాసర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర నాయకులు మార్గ దర్శనంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.పార్లమెంట్‌లో రెండు స్థానాలు ఉన్న బీజేపీ ఇప్పుడు అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సతీశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు,నర్సింగ్ రావు,సాయినాథ్,శంకర్,సాయిబాబా జిలేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శీరామ నవమి శోభ యాత్రలో మజ్జిగ పంపిణీ

**బాసర ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)** బాసర మండల కేంద్రంలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు ఈ శోభ యాత్ర సందర్భంగా వాసవి రెస్టారెంట్ యజమాన్యం సిబ్బంది ఆధ్వర్యంలో మంచినీటి పంపిణీ మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు పాల్గొన్న భక్తులకు హనుమాన్ స్వాములకు మజ్జిగ మరియు మంచినీటి ప్యాకెట్ల పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాసవి రెస్టారెంట్ యజమాని సంతోష్ గాదేవా ర్ గణేష్ గ దేవర్ మహేష్ రాజు సిబ్బంది పాల్గొన్నారు



## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మావల గ్రా మంలోని శ్రీ కోదండ రామాల యం లో నిర్వహించిన శ్రీ రామ నవమి వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా ఉదయం స్వామి వారి పల్లకి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం డప్పు చప్పుల్ల నడుమ సీత రాముల కల్యా ణాన్ని వైభవంగా నిర్వహించా రు. పెద్ద ఎత్తున భక్తులు పా ల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం జిల్లా కేం ద్రంలో నిర్వహించిన శ్రీ రామన వమి వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమల్లో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజి ఎంపిపి గోవ ర్ధన,మాజీ ఎన్ ఎస్ యు నా యకులు నరసింహా ,సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మద్దె ల శ్రీనివాస్, కుదురుపాక సురే ష్, ప్రేమల, బాలకృష్ణ, లస్మ న్న, వెంకటేష్, ముర్తుజా, దినే ష్, అడెల్లు, పెటన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పారాయణ సమాప్తిలో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** శ్రీ రామ నవమి సందర్బంగా హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన పారాయణ సమాప్తి కార్యక్రమంలో లిసర్పంచుల సంఘ రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రూపవతి జ్ఞానోబా పుష్కర్, గజానంద్ కోమ్మవార్, కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వసంత ఆడే, జ్వెలరి సంఘం అధ్యక్షుడు ఉట్ల శ్రీనివాస్, బాలు సెట్, గోవింద్ ,హరినివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ నాయక్, చోలే రమేష్ ,విజయ్ సంతోష్ సెట్, వాగ్మారే భానుదాస్, గిరిధర్ మహారాజ్ భగవాన్లు , అన్నా భావు సాఠె అధ్యక్షుడు కోర్రల మహేందర్, భక్తులు పాల్గొన్నారు.

## తాంసి శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** తాంసి మండలంలోని పొన్నారి గ్రామంలో నిర్వహించిన శ్రీరా మ నవమి వేడుకల్లో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. శ్రీరామ నవమి సందర్భంగా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చే శారు. రామ నవమి వేడుకల కు విచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆలయ కమిటీ స భ్యులు ఘనంగా సన్మానించా రు. ముందుగా గ్రామంలో ఏ ర్పాటు చేసిన హైమాస్ లైటు ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం హను మాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూ జలు చేసి షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అని ల్ జాధవ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు శాంతియుతంగా రామ నవమి జరుపుకోవాలని, అంద రికి శ్రీరామ నవమి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సేవాలాల్ దీక్ష విరమణ

**నార్నూర్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి )** బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ దీక్ష పరులు భక్తి నిష్ఠలతో చేపట్టిన దీక్షల విరమణ మరియు లక్ష్మి మాత ఆలయ మూడవ వార్శికోత్సవ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టి భోగ్ బండారో నిర్వహించారు. ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, %జ్ఞుఖంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ ఉప సర్పంచ్ చవాన్ మహేందర్, మాజీ జడ్పీటీసీ పుష్కర్ జ్ఞానోబా సెట్, ఫకీరా నాయక్, జనరల్ సెక్రెటరీ రాథోడ్ దిలీప్, గజానంద్ రాథోడ సురేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు విలాస్, చవాన్ సంతోష్ , విలాస్ భక్తులు పాల్గొన్నారు.

# రాజ రాజేంద్ర 'పొనకంటి' రామచంద్ర

మామడ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) పోనకంటి రామచంద్ర శతకానికి పొన్కల్ కు గల సంబంధం ఏంటి?

అసలు పోన్కల్ లో రాముల వారి ఆలయం ఎక్కడ ఉండేది. ఇప్పుడు ఆ భూమి ఏమైంది??

కూల్చిన కోనేరు రామాలయానికి సంబంధించిందేనంటా!


ఆ కోనేరు రాముల వారి గుడికి సంబంధించినదేనని అప్పటి పెద్దలు చెప్తుండేవారు.

పొనకంటి ( పోన్కల్) కు సంబంధం ??

జగదాభిరాముడి ఆనవాళ్లు జ్ఞాపకాలు మన దగ్గర ఉన్నాయి అంటూ ఆరతిస్తూ...

మన దగ్గర ఆయన నడిగాడిన ప్రాంతాల్లో మన పోన్కల్ ఒక్కటి

గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి పూర్వమే కొన్ని వేల సంవత్సరాల క్రితమే పోనకంటిలో శ్రీ రాములవారి ఆలయం ఉన్నట్టు గట్టి ఆనవాళ్లు కనిపిస్తున్నాయి



గతంలో కూల్చిన కోనేరు అది కూడా రాముల వారి ఆలయానికి సంబంధించిందేనని పెద్దలు చెప్తుంటారు.

పోన్కల్ గ్రామంలో గతంలో కూల్చిన కోనేరును తిరిగి పూడిక తీయడం ద్వారా గొప్ప పురాతన చరిత్ర కలిగిన రాతి కట్టడాన్ని భవిష్యత్తులో రాబోయే తరాలకు మన చరిత్ర ఆనవాళ్లను చూయించడానికి తోడ్పడుతుంది.

పురాతన కట్టడాలను పరిరక్షించడం , వాటిని పరిరక్షించుకోవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుంది .

ఇంతకీ ఆ కోనేరు ఆ శ్రీరామచంద్రుల వారిదా??

కలియుగ దైవం శ్రీ వెంకన్నకు సంబంధించిందా?? అనే స్పష్టత ఇప్పటి లేదు .



కానీ ఆనాడు రామాలయం ఉన్నట్టు రామచంద్ర శతకము ఒక గట్టి ఆధారం.

రాములు మన ఊరిలో ఉన్నప్పుడు ఆయనకు సంబంధించిన ఆలయపు భూమి, రాముల వారి ఆలయానికి సంబంధించినటువంటి చరిత్ర ఎందుకు మరుగున పడినట్లు!

### పోనకంటి - పోన్కల్‌కు సంబంధం

రావణుడు సీతమ్మను అవతరించి తీసుకెళ్తున్న సమయంలో తాను వెళుతున్న మార్గం తెలియజేసేందుకు ఆ తల్లి తన ఆభరణాలను అక్కడక్కడ జార విడిచిందని పురాణాలు చెబుతుంటాయి, అలా వెళ్తున్న ఓ క్రమంలో మామడ మండలం పొనకంటి ప్రస్తుత పోన్కల్ ప్రాంతంలోనూ నగలు పడినట్టు చరిత్ర చెబుతోంది,

సీతను వెతికేందుకు బయలుదేరిన హనుమంతుడి కి ఇక్కడ ఆభరణాలు కనిపిస్తాయి.

ఈ విషయాన్ని రాముడికి చెబుతూ రామా! పొన్న ( బంగారం) , కంటి ( చూసితి) ని అని అంజన్న చెప్పినట్లుగా ప్రతితీ.

అప్పటినుంచి ఈ ప్రాంతం పొనకంటి గా తర్వాత రాను రాను పోన్కల్ గా మరిది

# సైబర్ నేరాల అడ్డుకట్టకు
# ప్రజల అప్రమత్తతే పదునైన ఆయుధం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సైబర్ క్రైమ్, ఆన్ లైన్ ఫ్రాడ్, మొబైల్ హ్యాకింగ్ లాంటివి సం భవిస్తే సైబర్ క్రైమ్ ను సంప్ర దించాలి**

**సైబర్ క్రైమ్ గురైతే 1930 టో ల్ ఫ్రీ నెంబర్,**

**www.cybercrime.gov.in వెబ్సైట్ నందు సంప్రదించాలి**

**ఈవారం జిల్లా వ్యాప్తంగా 8 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి) సైబర్ క్రైమ్ నేరాలకు అడ్డుక ట్ట వేయాలంటే ప్రజల అప్రమ త్తతే పదునైన ఆయుధంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభివర్ణించారు. అప్ర మత్తత వల్ల ఎలాంటి సైబర్ క్రైమ్ నేరాలు జరగకుండా అ డ్డుకోగలమని ప్రజలకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. యువ త, ప్రజలు ముఖ్యంగా ఆన్ లైన్ లో థర్డ్ పార్టీ ఆప్స్ ను ఇ న్స్ స్టాల్ చేసుకోకుండా ఉండా లని, డబ్బు అత్యాశకు పోయి ఎవరు తమ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు తెలియజేయకుండా ఉండాలని తె లిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, క్రి ప్టో కాయిన్, మల్టీ లెవెల్ మా ర్కెటింగ్, డిజిటల్ అరెస్ట్, లోన్ అప్ ఫ్రైడ్, స్టాక్ మార్కెటింగ్ లో అపరిచిత వ్యక్తులతో ట్రే డింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నకి లీ లోన్ ఆప్స్, నకిలీ వెబ్సైట్లో ఉన్న అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడకుం డా ఉండాలని తెలియజేశారు.



### ఈ వారంలో ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన కొన్ని సైబర్ నేరాల వివరాలు..

ఆదిలాబాద్ పట్టణంలోని భా వన పోలీస్ స్టేషన్ లో నమోదై న కేసుతో ఒక వ్యక్తి అత్యధిక డబ్బును ఆన్ లైన్ లో స్టాక్ మార్కెట్ ద్వారా సంపాదించి పెడతానంటూ చెప్పడంతో త న యొక్క సొంత వివరాలు ఆ ధార్ కార్డు, పాన్ కార్డు లాంటి వివరాలతో ఒక డిమార్ట్ అకౌం ట్ తెరిచి, అందులో 5,29, 50 3/- రూపాయలను విడతల వారీగా వేయడం జరిగింది.అం దుకు గాను సైబర్ నేరగాడికి తన యొక్క వ్యక్తిగత సమా చారం పూర్తిగా ఉన్నందున ఆ డిమార్ట్ అకౌంట్లో బాధితునికి తెలియకుండా ట్రేడింగ్ చేసి న ష్టాల భారిన పడేయడం జరి గింది. అదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఒక వ్యక్తి లోన్ అప్లికేషన్ ఆన్ లైన్ ద్వారా థర్డ్ పార్టీ అప్లి కేషన్ వేసుకుని తన యొక్క ఫోన్ లోని అన్ని పర్మిషన్ లు ఇవ్వడం వల్ల, తన యొక్క వ్య క్తిగత సమాచారం అంతా ఆన్ లైన్ సైబర్ క్రైమ్ నేరస్తులు త స్కరించి, నగ్నంగా మార్ఫింగ్ చేసి తన మిత్రులకు కుటుంబ సభ్యులకు ఫోటోలను వీడి యోలను పంపిస్తానని బెది రించడం జరుగుతుంది. తాంసి మండలం లోని ఒక మహిళ త న వాట్సాప్ గ్రూపులో ఉన్న ఒక అప్లికేషన్ ను ఇన్స్ స్టాల్ చేసుకోవడం వల్ల తన యొక్క వాట్సప్ హ్యాక్ అయింది, దాని ద్వారా సైబర్ నేరగాళ్లు తన యొక్క యూపీఐ నుండి దా దాపు 5వేల రూపాయలను తస్కరించడం జరిగింది. బజా ర్ హత్నూర్ మండలంలో ఒక వ్యక్తి కేవైసీ అప్డేట్ చేసుకోవాల ని సైబర్ నేరగాళ్లు బ్యాంకు నుండి మాట్లాడుతున్నా మం టూ ఫోన్ చేయగా తన యొ క్క వ్యక్తిగత వివరాలను ఆన్ లైన్ మోసగానికి తెలియజే యడం వల్ల 19,600/- రూ పా యలను నష్టపోవడం జరిగిం ది. ఇలా అనేకమంది అమా యక ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని ఇక నుండి అప్రమత్తంగా ఉండాల ని ఎస్పి సూచించారు.



## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి

ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి) శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారా ముల కళ్యాణ మహోత్సవాల ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని వివిధ ఆలయాల్లో జరిగి న కళ్యాణ వేడుకల్లో మాజీ మంత్రి జోగురామన్న పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆది లాబాద్ పట్టణం లో ప్రసిద్ధ రా మాలయలను దర్శించు కు న్నారు. శ్రీ సీతారాముల కళ్యా ణ మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ని ర్వాహకులు ఆయనకు సాద రంగా స్వాగతం పలకగా స్వా మివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల ను స్వీకరించారు. ఈ మేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ శ్రీ రాముని ఆశీ స్సులతో ప్రజలంతా సుఖ సం తోషాలతో, ఆయురారోగ్యా లతో జీవించాలని కోరారు. ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ అనాదిగా వస్తున్న వేడుకలను ఘనంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రై తుల్లో సంతోషం విరాజిల్లాలని కోరారు. ఆయన వెంట నాయ కులు మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, గోవర్ధన్, వేణు యాదవ్, ధమ్మపాల్, కొండ గణేష్, నల్ల మహేందర్, తది తరులు ఉన్నారు.



## ఊరు వాడ వాడల సీతారామచంద్రుల కళ్యాణం మహోత్సవం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 6 శ్రీరామనవమి సందర్భంగా ఊరు వాడ వాడాలలో సీతారామూల కళ్యాణం రంగా రంగా వైబావంగా జరుపుకున్నా ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా బజార్హత్నూర్ మండలంలోని పలు గ్రామాలలో శ్రీరాముని కళ్యాణం ఊరేగింపుతో ఏర్పాటు చేసిన హనుమం తుడి గుడిలో పూజాలుచేసి గ్రామ ప్రజలు సీతారాముల కళ్యాణం లో పాల్గొన్ని ఆ దేవా దేవుడు శ్రీరాముల స్వామూల వారి దర్శించి ఆశీస్సులు అందుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మరియు భక్తులు గ్రామ పెద్దలు స్వాములు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): శ్రీరామనవమిని పురస్కరించుకొని మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని నార్లపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని రామాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ముందుగా కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కాంగ్రెస్ శ్రేణులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాలయ అభి వృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అంతేకాకుండా వార్డులో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి):** శ్రీరామనవమి పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేసి సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మంగళవాయిద్యాలతో తీర్ధపుబిందె, నిత్యార్చన, నిత్యహెూమం, శ్రీరామంజనేయ మూలమంత్ర హవనము కార్యక్రమాలను నిర్వహించారు. అభిజిత్ శుభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11:45 ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివార్లకు వేదపండితులు కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని దేవత మూర్తులను దర్శించుకున్నారు. మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ దంపతులు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేషసంఖ్యలో కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆనందడోలికల్లో ముంచెత్తాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడిని బలపర్చండి - దేశాన్ని కాపాడండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

### ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)** దేశం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించడానికి , దేశ ప్రజల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని, తద్వారా దేశాన్ని కాపాడుకోవచ్చని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. అదివారం రోజున బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, లంబాడితండలో అజ్మీరా శ్రీనివాస్ పార్టీ పతాకాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజుల పాటు బిజెపి వారోత్సవాలు ప్రతి ఊరిలో జరపాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, మోహన్, మద్దెర్ల శ్రీనివాస్, అరవింద్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు, వోడ్నాల భీమయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణ్ తన తండ్రి జ్ఞాపకార్థం తాండూర్ మండల కేంద్రం శివాజి చౌక్ (ఐబీ చౌరస్తా) లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాదారం ఎస్ఐ సౌజన్య తో కలిసి ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అభినవ సంతోష్ కుమార్ రాజ్ కిరణ్ , ప్రదీప్ రావు , కుమార్ చందు , ప్రశాంత్ , కృష్ణమూర్తి , రాఘవి కుటుంబ సభ్యులు శ్రావణ్ ఆధ్యా సాయి ప్రియ అశ్విని యశోద సంతోషి సురేష్ మౌనిక మనుమడు అర్చున్ తదితరులు పాల్గొన్నారు.





## జై బాపు జై భీం జైసంవిధాన్

### రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**వాంకిడి, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లో నీ పాట గూడ, సడక్ గూడ,. చౌప న్ గూడ, పిప్ప ర్ గొంధి,గ్రామాలలో జై బాపు జై భీం జై సంవిధాన్ పాదయాత్ర లో భాగంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాల మేరకు వాంకిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నీ బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతోందని అన్నారు నిండు సభలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిని అవహేళన చేశారు.అని అన్నారు బలహీన వర్గాలప్రజలకు న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ మండో కార్ అనిల్ , ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జబోరే గణేష్, సీనియర్ నాయకుడు మల్లయ్య, సెల్వాట్ కార్ పెంటు, చౌ పన్ గూడ మాజీ సర్పంచ్ సిడం అన్నిగా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దార కళ్యాణి అధ్యక్షతన ఘనంగా బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి పట్టణంలో గల పాత బస్టాండ్ దగ్గర మరియు రైల్వే స్టేషన్ దగ్గర భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పార్టీ వ్యవస్థాపకులను మరియు కార్యకర్తలు చేసిన త్యాగాలని స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని అలాగే ఒక్కో కార్యకర్త 100 మందితో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు శణిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు బుల్లెట్ల కేశవరెడ్డి, ఉప్పుల మోహన్,జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,యువ నాయకుడు కునిరాజుల అరవింద్ పుల్లూరి రాము, తోటపల్లి ఓం సాయి, గర్రెపల్లి రాకేష్, కొండా శ్రీకాంత్, గంపల చంద్రమౌళి, పోత రాజుల శంకర్, ఏనుగు నరేష్, పాంచాల శ్రీనివాస్, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.